www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 6 సెప్టెంబర్ 2024
5
తిరుపతి



ఎంఎల్ఎ ఆదిమూలంను అరెస్టు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలంను తక్షణమే అరెస్టు చేయాలని, ఎంఎల్ఎ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయంతి, సాయిలక్ష్మి డిమాండ్ చేశారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఐద్వా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మహిళా నాయకురాలిపై లైంగిక వేధింపులు పాల్పడమే కాకుండా, అత్యాచారం చేసి, ఆమెను బ్లాక్ మెయిల్ చేశారని బాధితురాలు చెబుతున్నారని, సిఎం చంద్రబాబుకు లేఖ రాసినా పట్టించుకోకపోవడంతో మీడియాను ఆశ్రయించారన్నారు. తీరా మీడియాలో వార్తలు రావడంతో స్పందించి ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.జయచంద్ర, హేమలత, కోమలమ్మ, లలితమ్మ, ఎం.నరేంద్రమ్మ, సంధ్య, మహాలక్ష్మి, రమాదేవి, రాజు, యుగంధర్ పాల్గొన్నారు.

అక్రమార్కుల అడ్డా..

రాజీవ్‌నగర్ సర్వే 'హైడ్రామా' బిడ్డ..

అక్రమార్కుల అడ్డా రాజీవ్ నగర్.. పట్టణీకరణకు అనుగుణంగా మినీ శ్రీకాళహస్తిగా రాజీవ్ నగర్‌ను గత పాలకులు తీర్చిదిద్దాలనుకున్నారు.. అయితే భూ.చుగ్గాళ్లకు అమిత భాండాగారంగా కోట్లు దోచిపెట్టింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా నేటి పాలకులు సమగ్ర సర్వే పేరిట విచారణ చేపట్టాలని అందరూ నోరెళ్ల బెడుతున్నారు. దొంగే దొంగ అన్నట్లు.. దొంగ చేతికే తాళాలిచ్చినట్లు కొందరు రాజీవ్ నగర్ పై అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు సర్వేలో పాలు పంచుకోవడం, వారికి వందల సంఖ్యలో ప్లాట్లు దిగమింగిన కొందరు మాజీ కౌన్సిలర్లు, భూ అక్రమాలకు పాల్పడ్డ వారు సలహాలు, సూచనలు చేస్తుంటే సర్వే ఎంత పారదర్శకంగా సాగుతుందో ఇట్టే అర్థమవుతుంది. గత వైసిపి పాలనలో రాజీవ్ నగర్ వేదికగా రూ.2 వేల కోట్ల అవినీతి జరిగినట్లు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఎమ్మెల్యే ఆరోపించారు. తాజాగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ రాజీవ్ నగర్ పై సమగ్ర విచారణ చేసి అక్రమాలు వెలికి తీయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాజీవ్ నగర్‌లో 54 రోజుల్లో చేపట్టిన సమగ్ర సర్వే అంత పారదర్శకంగా లేదని స్థానిక టిడిపి నేతలే బహిరంగంగా విమర్శలు చేస్తున్న పరిస్థితి తలెత్తింది. దీనిపై మరింత లోతుగా విచారణ జరగాలన్న డిమాండ్ వినిపిస్తున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలో నానాటికీ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో అందుకనుగుణంగా శ్రీకాళహస్తి శివారు ప్రాంతంలో పేదలకు పెద్ద సంఖ్యలో ఇళ్లు నిర్మించేందుకు 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసింది. అందుకోసం తొట్టంబేడు గ్రామ రెవెన్యూ దాఖలాలో ఉన్న సర్వే నెం. 248లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి ధారా దత్తం చేసింది. అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న ఎస్ సి వి నాయుడు ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి రాజీవ్ నగర్ గా పేరు పెట్టి శంకుస్థాపన చేశారు. 2005లో మొదటి విడత, 2008–09లో రెండో విడత, 2009–10లో మూడో విడతగా 6,833 ప్లాట్లను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో పంపిణీ చేశారు. తరువాత ఎస్సీవీ నాయుడుపై మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలిచిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఓ సర్వే నిర్వహించి, 3 వేల ప్లాట్లను రద్దు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కొందరు కౌన్సిలర్లు, రియల్టర్లు రాజీవ్ నగర్ లో వందల సంఖ్యలో స్థలాలు ఆక్రమించారన్న ఆరోపణలు వచ్చాయి. అదేవిధంగా టిడిపి అధికారంలో ఉండగా కూడా కొందరు కౌన్సిలర్లు, నాయకులు స్థలాలు ఆక్రమించి కట్టడాలు అమ్ముకుని సొమ్ము చేశారన్న ఆరోపణలు వచ్చాయి. రద్దయిన పట్టాలతో పాటు రద్దు కాకుండా నిర్మాణాలు జరగని స్థలాలు కూడా ఆక్రమణకు గురయ్యాయి. చివరకు 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక రాజీవ్ నగర్ అక్రమాలపై పెద్ద ఎత్తున భూ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు, నాయకులు, కార్యకర్తలపై తీవ్ర స్థాయిలో దుమారం రేగింది. మరి ఈ స్థాయిలో ప్రభుత్వాలు మారిన ప్రతి సారీ అక్రమార్కులు రాజీవ్ నగర్ ను దోచేస్తే పాలకులు ఏం చేస్తున్నట్లో అంతుచిక్కని ప్రశ్న. పాలకుల ఉదాసీన వైఖరి కారణంగానే కొందరు రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, హౌసింగ్ అధికారులు కూడా రాజీవ్ నగర్ లో అక్రమాలకు పాల్పడే అవకాశాన్ని కల్పించింది. ఈ తరుణంలో ప్రస్తుత పాలకులు రాజీవ్ నగర్ భూ అక్రమాలపై సమగ్ర సర్వే విచారణ అంటూ హైడ్రామా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తిరుపతి కచ్చపిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

సమాజ దిశ నిర్దేశకులు

వేడుకగా గురుపూజోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి, యంత్రాంగం

సమాజ దిశ నిర్దేశకులు గురువులని వక్తలు ఉద్ఘాటించారు. జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించారు. గురువారం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో జిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గురు పూజోత్సవం జరిగింది. ఆహూతులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 150 కోట్లు పైబడి భారత జనాభా ఉంటే అందులో సుమారు 60 కోట్ల మంది 25 సంవత్సరాలలోపు వారు ఉంటారని, వారిని సమాజానికి ఎంతగానో ఉపయోగపడే విధంగా గురువులు వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా ఓ కొటేషన్‌ను గుర్తు చేశారు. 'మన లక్ష్యం నక్షత్రం ఉంటే, కనీసం మనం మేఘాలను చేరుకుంటాం' అని తమ గురువులు తమకు చెప్పేవారన్నారు. ఏపిజే అబ్దుల్ కలాం గొప్ప భవిష్యత్తు కొరకు కలలు కనాలని చెప్పే వారని, గొప్ప లక్ష్యం ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 2300 పైచిలుకు పాఠశాలలు ఉన్నాయని, మన రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు అందిస్తూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తోందని, ఇలా పలు పథకాలు విద్యార్థులకు అమలు చేస్తోందని అన్నారు. పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా ఆటలు ఆడించి ప్రోత్సహించాలని సూచించారు. ఎంఎల్‌సి సుబ్రమణ్యం, చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నాని పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 72 మందికి ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా. వి. శేఖర్, ఉప విద్యాధికారులు బాలాజీ, ప్రభాకర్ రాజు, శాంతి పాల్గొన్నారు.

ఎస్‌వి వైద్య కళాశాల భువజన విజయం ఆడిటోరియంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో జరిగింది. పూర్వ వైద్య విద్యార్థుల భవనంలో టీచర్స్ డే కార్యక్రమంలో డాక్టర్ సునీత సుబ్రమణ్యం గోల్డ్ మెడల్ ఆర్యేషన్ నిర్వహించి, తమిళనాడు రాష్ట్రం చెన్నైకి చెందిన మహిళ వైద్య నిపుణులు డాక్టర్ సంపత్ కుమారి, ప్రసూతి విభాగాధిపతి, ముత్తు కుమరన్‌కు బంగారు పతకాన్ని అందించారు. భారత సేవా సంస్థ ఆధ్వర్యంలో స్కోప్ ఫౌండేషన్ గుంటూరు వారు శ్రీ సర్వే పల్లి రాధా కష్ణన్ ఆచార్య దేవోభవ నేషనల్ అవార్డ్ 2024, మెరిటోరియస్ సర్వీస్ అవార్డ్ ను వశిష్ఠ, చైతన్య పాఠశాలలు అధినేత డాక్టర్ కొండూరు రెడ్డెయ్య రాజుకి బహుకరించారు. ఎస్వీయూలో వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ఆధ్వర్యంలో జరిగింది. సూళ్లూరుపేట వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రతిభ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ బాబు, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శివని, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు జానకిని సత్కరించారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. 'అధ్యాపక వత్తిలో రాణిస్తున్న మనకు జీవిత పాఠాలను నేర్పిన ఆదర్శ గురువులను స్ఫూర్తిదాయకంగా తీసుకుందాం' అని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి. రమణ అన్నారు. శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా విశ్వ విద్యాలయంలోని సావేరి సెమినార్ హాలులో వీసీ ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ రజని ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్కృత యూనివర్సిటీ చెలికాని అన్నారావు సభా భవనంలో ముఖ్య అతిథులుగా అమెరికాలోని మానసిక చికిత్స, మానసిక విశ్లేషణ సంస్థ ఆచార్యులు ప్రొ.మనోహర్ షిండే విచ్చేసి, గురుపూజోత్సవ కార్యక్రమం ఔన్నత్యాన్ని, విద్యావ్యవస్థకు గురువులే మూలస్థంభాలని, అటువంటి విద్యావ్యవస్థను విశ్వవిద్యాలయం ద్వారా మరింత ఉన్నత మార్గంలో ముందుకు తీసుకువెళ్లాలని ఆయన వివరించారు. తిరుపతి టిఎస్ఎన్ పురం శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్, జోనల్ కోఆర్డినేటర్ సుధా నాయర్ పాల్గొన్నారు. షార్‌లో కురూప్ ఆడిటోరియంలో డైరెక్టర్ రాజరాజన్ అధ్యక్షతన నిర్వహించారు.

బడినే గుడిగా మలిచి..

నాలుగు దశాబ్దాల పాటు బడిని గుడిగా భావించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన మేటి అధ్యాపకులు కుంతాటి వెంకటరెడ్డి దంపతులను వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున ఆధ్వర్యంలో సత్కరించారు. గురుపూజోత్సవం పురస్కరించుకుని మాజీ వైస్‌ఛాన్సలర్ వెంకటరెడ్డిని ఆయన నివాసంలో సత్కరించారు. జీవితచరమాంకంలో వారి స్వీయచరిత్ర ఉపాధ్యాయ లోకానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతిబాలోత్సవం అద్యక్ష, కార్యదర్శులు నడ్డినారాయణ, పయ్యావుల గురునాథం, నెల్లూరు మునిలక్ష్మి, డాక్టర్ రవీంద్ర, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట మార్కెట్ సెంటరులో సిఐటియు అనుబంధ సంస్థగా కోటపోలూరు, మినమలమూడి, పోలపల్లి ఆటోస్టాండును గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి కె.లక్మయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రభుత్వము సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు చంద్రశేఖర్ సమక్షంలో కోటపోలూరు స్టాండ్ కు కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జయకర్, ఉపాధ్యక్షులుగా మహేష్, సెక్రటరీగా చెంగయ్య, జాయింట్ సెక్రటరీగా ఆనందు, ట్రెజరర్‌గా మస్తాన్‌ను ఎన్నుకున్నారు.

'ఆర్ఎస్' మృతి తీరని లోటు : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సిపిఎం సీనియర్ నాయకులు, పోరాటయోధులు, పశ్చిమ గోదావరి జిల్లా ప్రియతమ నాయకుడు, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణ (97) మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తిరుపతి సిపిఎం జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఆశీష్ గుప్త

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి జిల్లాలో అమలవుతున్న ఉపాధి హామీ పనులను భారత గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ ఆశిష్ గుప్తా గురువారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నరేగా పేదలకు వరమని అన్నారు. ఉపాధి హామీ పనులను మూడు రోజుల పాటు పరిశీలించనున్నారు. ముందుగా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి సమావేశమయ్యారు. కలెక్టర్ జిల్లాలో అమలవుతున్న ఉపాధి హామీ పనుల ప్రగతిని వివరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర జాయింట్ కమిషనర్ శివప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో నరేగా కింద వివిధ పనులు చేపడుతున్న శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు

తిరుపతి సిటీ : తిరుపతిలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా, సమయపాలన పాటించని మద్యం దుకాణాలపై పోలీసులు కొరడా ఝులిపించారు. తిరుపతి సబ్ డివిజన్ డిఎస్పీ వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాల పై తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా లక్ష్మీపురం సర్కిల్ లోని యాలమూరి బార్ అండ్ రెస్టారెంట్, డిఆర్ మహల్ రోడ్డులోని గణేష్ బార్ అండ్ రెస్టారెంట్ ల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి తెల్లవారుజామున మద్యం విక్రయంచడంతో బార్ ఓనర్, క్యాషియర్, సప్లయర్ ను అరెస్టు చేశారు. నగరంలో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్, డిఎంహెచ్ఓ

నేత్రదానంతో చూపు ప్రసాదించండి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

జాతీయ నేత్రదాన 39వ పక్షోత్సవ ర్యాలీని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రారంభించారు. నేద్రానం చేసి, చూపులేని ఇద్దరికి చూపును ప్రసాదించాలని పిలుపునిచ్చారు. గురువారం రుయా ఆస్పత్రి నుంచి ఎస్వీ మెడికల్ కళాశాల వరకు ర్యాలీ సాగింది. కలెక్టర్ మాట్లాడుతూ గతనెల 25 నుంచి సెప్టెంబర్ 8 వరకూ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేత్రదానం చేసి అంధులకు చూపునివ్వాలన్నారు. మూఢనమ్మకాలు వదిలి నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. శ్రీహరి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయా నేత్ర విభాగాధిపతి చలపతి రెడ్డి, డిఐఓ శాంత కుమారి పాల్గొన్నారు.

పారదర్శకంగా బిఎల్ఓ ఇంటింటి సర్వే : కలెక్టర్

ఫొటో ఎలక్ట్రోరల్ సర్వే పారదర్శకంగా, లోపాలు లేని డ్రాఫ్ట్ ఫొటోతో రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నియోజకవర్గాల, మండలాల బిఎల్ఒలతో వర్చువల్ విధానంలో కలెక్టర్ సమీక్షించారు. బిఎల్ఒలు చేపట్టిన గృహ సందర్శన ద్వారా సర్వేలో ఓటర్ల జాబితా పరిశీలించి మార్గదర్శకాల మేరకు గుర్తించిన లోపాలను సవరించాలన్నారు. ఒక కుటుంబంలోని వారు అందరూ ఒకే పోలింగ్ కేంద్ర పరిధిలో ఉండేలా వారితో మాట్లాడి డూప్లికేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్టోబర్ నాటికి 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుల్గఆ నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి రామ్ మోహన్, నరసింహులు ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

పులికాట్ ఎకో సెన్సిటివ్ జోన్ కమిటీ ఏర్పాటు

పులికాట్ సరస్సు పర్యావరణ హితంగా, పులికాట్ పక్షుల అభయారణ్యం కోసం చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ కమిటీఏర్పాటుతో పలు సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిటీ సభ్యులతో చర్చించి ముఖద్వారం పూడికతీత, రహదారి వెడల్పు అంశాలపై ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పూడికతీత ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఉపాధి కలుగుతుందన్నారు. సాగరమాల పూడిక తీతకు నిధులు విడుదల మేరకు పనులు చేపడతామన్నారు. ఇరకంకుప్పంలో పట్టాల పంపిణీకి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపి గురుమూర్తి, ఎంఎల్ఎ నెలవల విజయశ్రీ, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ శామ్యూల్, రీజనల్ డైరెక్టర్ పర్యాటక శాఖ రమణ ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎ.నాగరాజు పాల్గొన్నారు.

ఫ్రీ హోల్డ్ భూములపై విచారణ చేపట్టాలి : సిపిఎం

సత్యవేడు : ఫ్రీ హోల్డ్ భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సత్యవేడు కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో భూ సమస్యలపై సమావేశం గురువారం జరిగింది. దాసరి జనార్ధన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసైన్డ్ భూ లబ్ధిదారులకు మేలు చేకూర్చాలని ఉద్దేశంతో వారి భూములకు సర్వహక్కులు కల్పిస్తూ నిషేధిత జాబితా నుండి తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకునేలా జీవోను విడుదల చేసిందన్నారు. ఈ విషయాన్ని ముందే గ్రహించిన పెత్తందారులు రాజకీయ భూ బకాసురులు నిరుపేదలను బెదిరించి ఏదో కొంత సొమ్ము వారికిచ్చి బాండ్ల ద్వారా విక్రయం చేసినట్లుగా రాయించుకుని ఈ జీవోను అడ్డగోలుగా ఉపయోగించుకుని అధికారబలం అధికారుల అండదండలతో చేయించుకుని జీవోను దుర్వినియోగం చేశారన్నారు. ఇలాంటి ఘటనలు ఎస్సీలు అధికంగా ఉన్న సత్యవేడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చోటు చేసుకున్నాయన్నారు. పేరడం, కన్నవరం గ్రామాల్లో ప్రభుత్వ భూములను పెత్తందారులు 40 ఎకరాలు ఆక్రమించుకున్నా చర్యల్లేవన్నారు. చెన్నేరి గ్రామంలోని ఊతుకోట సత్యవేడు రహదారి పక్కనే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్రభుత్వ భూమిని వెంచర్లుగా వేసి విక్రయిస్తున్నారన్నారు. కెవిబిపురం మండలంలో 54వ సర్వే నంబర్‌లో డికెటి ఫ్రీ హోల్డ్ భూవివాదాలు ఉన్నాయన్నారు. వివాదాస్పద భూములపై జాయింట్ సర్వే నిర్వహించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

మేయర్ పుట్టినరోజుకు అన్నదానం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరపాలక సంస్థ తొలి మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన వేడుకలు గురువారం ఉదయం తన ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య వివిధ శాఖల ఉద్యోగులు మేయర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. దొడ్డ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. వైష్ణవి హాస్పిటల్ వద్ద డాక్టర్స్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయవాడలో కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు మెరుగుపరిచే వరకు సహాయ చర్యలు చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడలోని వరద ప్రాంతాల్లో తిరుపతి నగరపాలక సంస్థ బందం సహాయ చర్యల చేపట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్యతో పాటు 75మంది పారిశుద్ధ కార్మికులు, సూపర్ వైజర్లు, ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ డిఈ తో పాటు పలువురు బుధవారం విజయవాడకు వెళ్లారు. విజయవాడలో సాధారణ పరిస్థితి వచ్చే వరకు తిరుపతి నగరపాలక సంస్థ బందం ఇక్కడే ఉండి పనులు చేయాలని ఆదేశించారు. సహాయ చర్యల కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.ఈ లు సంజయ్ కుమార్, మహేష్, రాజు ఉన్నారు.

క్రీడల కేంద్రంగా తిరుపతి : ఎంఎల్ఎ ఆరణి

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

అన్నమయ్య మార్గ్, రామి గెస్ట్ లైన్ రోడ్డు లోని సామ్స్ క్రికెట్ క్లబ్ ను ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు గురువారం ఉదయం ప్రారంభించారు. ముందుగా సామ్స్ క్రికెట్ క్లబ్ ప్రాంగణం లో ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే ఆరణి నిర్వహించారు. అనంతరం క్రికెట్ కోర్ట్స్ ను ఆయన ప్రారంభించారు. నగరంలో ఉన్నతమైన క్రికెట్ క్లబ్ నగర వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే ఆరణి ఉత్సాహంగా క్రికెట్ ఆడారు. నగరంలో వాకింగ్ పార్కులు, యోగా కేంద్రాలతో ప్రజలు వ్యాయామం పై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమాస రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకులు రాజా రెడ్డి, బాబ్జీ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు టిటిడి ఉద్యోగుల విరాళం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విజయవాడ పరిసర ప్రాంతాల్లో తుపాను బీభత్సంలో నష్టపోయిన ప్రాంతాల సహాయార్థం టిటిడి ఉద్యోగుల ఒకరోజు మూల వేతనాన్ని అందిస్తున్నట్లు టిటిడి ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు ఆ సంఘం నాయకులు టిటిడి ఈవో శ్యామలరావును కలిసి ఈ నిర్ణయాన్ని వెల్లడించాయి. సెప్టెంబర్ నెల మూలవేతనంలో ఒకరోజు వేతనాన్ని వసూలు చేసి సిఎం సహాయనిధికి పంపించాలని విన్నవించారు. అడ్వాన్స్‌గా చెక్కు రూపంలో ఇవ్వాలని కోరారు. ఈవోను కలిసిన వారిలో టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, గంపల వెంకటరమణ రెడ్డి, ప్రసాద్‌రావు, భాస్కర్, రామచంద్ర, వాసు, నాగార్జున, ఆంజనేయులు, ముని వెంకటరెడ్డి, ఇందిర, కల్పన ఉన్నారు.

ఈవోను కలిసి వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగ సంఘాలు

ప్రకృతి వ్యవసాయ క్షేత్రం పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి రూరల్ వేమూరు గ్రామంలోని దామా అయ్యప్పనాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ అధికారులు, ఎడిఎలు గురువారం పరిశీలించారు. భూమిని తక్కువగా దున్నడం, పంట వ్యర్థాలతో భూమిని కప్పి ఉంచడం, పట్టు పురుగుల పెంపకం, దేశీ ఆవుల ఎరువులు, కషాయాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీజామతం, జీవామతం, ఘనజీవామతం, విత్తనపు గుళికలను స్వయంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతోపాటు ప్రకతి వ్యవసాయ డిపిఎం షణ్ముగం పాల్గొన్నారు.

అధిక రసాయనాలు అనర్థం : ఎడిఎ

పంటలకు అవసరానికి మించి రసాయన మందులు, ఎరువుల వాడకం వల్ల మేలు కంటే కీడే ఎక్కువని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య అన్నారు. కెవిబిపురం మండలం కళత్తూరు గ్రామంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. పొలాలకు కలుపు మందులు వాడటం వలన భూములు జీవం కోల్పోయి బలహీన పడుతున్నాయని తెలిపారు. రబీ వరి సాగులో పచ్చిరొట్ట, జీవన ఎరువులు, నానో ఎరువుల వినియోగం గురించి ఏఓ వేణుగోపాల్ రావు రైతులకు వివరించారు. సజ్జలో పంటకు నష్టం చేస్తున్న కత్తెర పురుగు నివారణ చర్యల గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్, ప్రకతి వ్యవసాయ సిబ్బంది వేంకటాచలం పాల్గొన్నారు.

పరిరక్షకులే...భక్షకులైతే..!

మఠం భూమిలో ఆక్రమణల కూల్చివేత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ స్వామి హథీరాంజీ మఠానికి చెందిన భూమిలో శ్రీ స్వామి హథీరాం బావాజీ మఠం పరిరక్షణ సమితి అనే పేరుతో చట్ట వ్యతిరేకంగా సంస్థను ఏర్పాటు చేసుకొని మఠం భూమిని అన్యాక్రాంతం చేస్తూ క్రయ విక్రయాలను సాగించడంపై మఠం అధికారులు అక్రమ నిర్మాణాలను గురువారం కూల్చివేశారు. మఠం పరిపాలన అధికారి తెలిపిన వివరాల మేరకు... పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శిగా చెప్పే శివా నాయక్ శ్రీ స్వామి హథీరాం బావాజీ గుడి నిర్మించాలని 2022లో దేవాదాయ శాఖ కమిషనర్‌కు అర్జీ ఇచ్చారు. సదరు అర్జీపై అప్పటి మొహంతు అర్జున్ దాస్ 2006లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మఠం భూమిని ఇతరులకు ఏ విధంగా కేటాయించడానికి వీలులేదని దేవాదాయ శాఖ కమిషనర్ కు లేఖ రాశారన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో శివా నాయక్, హరిప్రసాద్ నాయక్, కిషోర్ నాయక్ అనే వ్యక్తులు తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 364 లోని ఎ18.90 సెంట్లు, 368/1 లోని ఎ7.70 సెంట్లు భూమిలో అక్రమంగా

ప్రవేశించడంతో వెంటనే స్పందించిన అప్పటి మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు భూమి వద్దకు వెళ్లి ఆక్రమణదారులను అడ్డుకున్నారు. శివ నాయక్ మహంతు అర్జున్ దాసు ఈ స్థలాన్ని తమకు దానంగా ఇచ్చారని చెప్పి పేపర్లను చూపారన్నారు. వారు చూపిన డాక్యుమెంట్లు తయారుచేసినవిగా గుర్తించి ప్రశ్నించగా దాడికి తెగబడుతూ మఠం సిబ్బందిపై దౌర్జన్యం చేయగా తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామన్నారు. మఠం భూమిని ఎలాగైనా దక్కించుకోవడానికి హైకోర్టు వారిని శివానాయక సంప్రదించగా అక్కడ కోర్టు వారు మఠంకు చెందిన స్థలాలు ఎవరికీ కేటాయించడానికి వీలులేదని తెలిపారు. ఎన్నికల సమయంలో శ్రీ స్వామి హథీరాం బావాజీ ఆలయాన్ని నిర్మించి, ఆలయ సమీపంలో అక్రమంగా లేఅవుట్లు వేసి ప్లాట్లను నిర్మించారన్నారు. మరోసారి అడ్డుకోవడానికి ప్రయత్నించిన అప్పటి మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు, ఏఈఓ శ్రీనివాసులు రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించారన్నారు. మఠం భూమిని ఆక్రమించిన వారు నకిలీ డాక్యుమెంట్లను సష్టించి వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఇచ్చి లబ్ధి పొందడానికి ప్రయత్నం చేశారన్నారు. గురువారం ఉదయం రెవిన్యూ, పోలీసుల సహకారంతో మఠం చెందిన భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను జెసిబి యంత్రాల సహాయంతో కూల్చివేశామన్నారు. మఠం భూమిని కొని ఎవరు మోసపోవద్దని పరిపాలన అధికారి రామారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-యర్రావారిపాళ్యం: మండలంలోని కోటకాడపల్లి, బోడేవాండ్లపల్లి మార్గమధ్యంలో గల వలసపల్లి రోడ్డు దగ్గర వర్షా కాలంలో తలకోన ఏరు ప్రవహిస్తుంది. ఏరు ప్రవాహం వచ్చిన ప్రతీ సారి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఈ రోడ్డు మార్గంలో సుమారు 10గ్రామల ప్రజలకు రవాణా సౌకర్యం పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం శాశ్వత నిర్మాణం చేపట్టడానికి సమయం పడుతుంది. కాబట్టి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశానుసారం తాత్కాలికంగా సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేపట్టినట్టు స్థానికులు తెలిపారు.

తిమ్మప్ప ఆలయ పున:నిర్మాణానికి శ్రీకారం

ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్న భక్తులు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ పరిధిలోని అతి పురాతనమైన తిమ్మప్ప ఆలయ పున:నిర్మాణ కార్యక్రమాన్ని ఆ ఆలయ పున:నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తపసి మురళి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గుర్రాల బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో బాలకృష్ణ, రమణ, లక్ష్మీపతి, ఈశ్వర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ధరలను తగ్గించాలి: సిపిఐ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్యులు, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నాయుడు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద దర్నా చేపట్టారు.

'జీవో నెంబర్ 21ను రద్దు చేయాలి'

ప్రజాశక్తి-గూడూరు టౌన్: మోటారు కార్మికులకు నష్టం కల్గించే జీవో నెంబర్ 21ను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి అధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు రామానాయుడు, ప్రజ నాట్యమండలి రాష్ట్ర నాయకులు చిన్నం పెంచలయ్య, చంద్రయ్య, నారాయణలు మాట్లాడుతూ రవాణా శాఖ జారీ చేసే ఫిట్ నేస్ సర్టిఫికేట్‌లను ప్రైవేటి కరణ కాకుండా ప్రభుత్వం ద్వారానే యధావిధిగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, శశి, సివిఅర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'రోగులకు ఆలయ భోజనం అందివ్వాలి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి రోగులకు శ్రీకాళహస్తి ఆలయం నుంచి భోజనం సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆసుపత్రికి ఆలయం నుంచి భోజన సరఫరా ఆగిందని తెలిపారు. కోటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడుస్తున్నా రోగులకు భోజన సరఫరాన్ని ఎందుకు పునరుద్ధరించలేదని ప్రశ్నించారు. ఆ దిశగా చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

గిరిపుత్రులకు పీఎంయూ చేయూత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: గిరిపుత్రులకు పిఎంయు (ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్) పూర్తిస్థాయిలో చేయూతనిస్తోందని గిరిజన సంక్షేమ శాఖ పోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని ఎర్రగుడిపాడు గిరిజన కాలనీలో గురువారం పీఎంయూ సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎర్రగుడిపాడు గిరిజన కాలనీలో 55కుటుంబాల వారున్నాయని చెప్పారు. వీరికి ఆధార్, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, జాబ్ కార్డ్, రైస్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, ఓటర్ గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. ఫలితంగా వీరంతా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్నట్లు వివరించారు. ఈ విషయాన్ని గుర్తించిన పిఎంయు సిబ్బంది వీరిపై ప్రత్యేక దృష్టి సాధించి కొద్ది రోజులుగా ఆ కాలనీలో తిష్ట వేసి 141 మంది గిరిజనులకు ఆధార్ నమోదు చేసి ఉచితంగా కార్డులను పంపిణి చేశామని తెలిపారు. అదే విధంగా వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పిఎంయు కృషి చేస్తుందని చెప్పారు. సిబ్బంది పీఐఓ జాన్, ఏపిఐఓ బషీర్బా, పాఠాశాల హెచ్ఎం హరికృష్ణ ప్రసాద్, విఆర్ఓ పూర్ణిమ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: కేవీబీ పురం మండలం లోని రాగిగుంట కొటమంగాపురం గ్రామంలో ఉన్న 33/11కేవి సబ్ స్టేషన్‌లో గురువారం విద్యుత్ సరఫరాపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీకాళహస్తి రూరల్ ఏడి పరిశుద్ధ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 11కెవి ఫీడర్, ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్స్ అంతరాయం గల కారణాలను నివారణ చర్యలు గురించి వివరించారు. విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డిపార్ట్మెంట్ అంతరాయాలకు సంబంధించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని హమీ ఇచ్చారు.

గురుభ్యోనమః

బుచ్చినాయుడు కండ్రిగలో

గూడూరులో

కోటలో

నారాయణవనంలో

పుత్తూరులో

ఎంబియులో

సత్యవేడులో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయా కార్యాలయాలు, సంస్థల్లో ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-గూడూరు టౌన్: రెండవ పట్టణంలోని ఎపిటీడబ్ల్యూఆర్ మినీ గురుకులంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముందుగా నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మేరీ ప్రియత, తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. గురువారం ఎంఈవో కార్యాలయం వద్ద గురుపూజోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంఈవో తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, నాయకులు అమ్ములు, మాధవయ్య, జీవరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం(చంద్రగిరి): సమాజంలో బావి భారత పౌరులను తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తులు గురువులని మోహన్ బాబు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎం.మోహన్ బాబు అన్నారు. గురువారం ఎంబీయులో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం మోహన్ బాబు తండ్రి మంచు నారాయణస్వామి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చంద్రగిరి ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ చందమౌళి, ఎంపీడీవో బాలాజీ నాయక్, ఎంఈవోలు లలిత కుమారి, భాస్కర్ బాబులు హాజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆర్‌సి పురంలో.. ఎంఈవోలు మార్కొండయ్య నాయుడు, జయవేలు ఆధ్వర్యంలో గురువారం కమ్మ కండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుగుణ, ఉపాధ్యాయులు స్నేహలత, అరుణ, మనోహర్, లోకేష్ బాబు, సులోచన, తేజవతిలను ఘనంగా సన్మానించారు.

సత్యవేడు: ప్రతి విద్యార్థులో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన జ్యోతులను నింపే వారే ఉపాధ్యాయులని వక్తలు అన్నారు. గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టంర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

కోట: మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంఈవోలు శైలజ, మస్తానయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తహశీల్దార్ జయజయరావు ఎంపిడివో భవాని, ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్, సురేష్, శైలజ, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శవంతంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు.

నాయుడుపేట: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందిస్తారు. ఈ క్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో నాయుడుపేట జడ్పీ హైస్కూల్లో ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న కే.సుబ్బారావును ఎంపిక చేశారు. ఆ పాఠశాలలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించినప ప్రభుత్వం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం తిరుపతిలో కలెక్టర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా సుబ్బారావు ఈ అవార్డు అందుకున్నారు.

ఓజిలి: విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులు నారాయణ, శంకరయ్య, శంకరయ్యలను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సత్కరించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవోలు శైలజ, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో రజనికాంత్ పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పార్లపల్లి పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా 11మందిని గుర్తించి సన్మానించారు. రవీంద్రారెడ్డి, విజయలక్ష్మి, చంద్రశేఖర, వెంకటేశ్వరరావు, మస్తానమ్మ, మురళి ప్రసాద్, చలముని, విశ్వనాథ్, నర్సింగరావు, వరలక్ష్మి, గోమతి తదితరులను సత్కరించారు.

దొరవారిసత్రం: మండలంలోని తల్లంపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధన సాగిస్తున్న ఉపాధ్యాయుడు వాటంబేటీ శ్రీనివాసులు జిల్లాస్థాయి ఉత్తమ విద్య బోధకునిగా ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని అవార్డులు, ప్రశంసా పత్రాలతో ఆయనను సన్మానించారు.

తిరుపతి డెస్క్: నారాయణవనం మండలంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలక ఆడిటోరియంలో అధ్యాపకులు విద్యార్థులు ఎల్ఓడీలు ప్రిన్సిపాల్ చైర్మన్ అశోక్ రాజుతో పాటు ముఖ్యఅతిథిగా పుత్తూరు యూనియన్ బ్రాంచ్ మేనేజర్ హరిత పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జనార్దన్ రాజు, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-దొరవారిసత్రం: భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల అభివృద్ధి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు అంబేద్కర్ అభిమానులు గురువారం మండల కేంద్రంలో ప్రారంభ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో ఉన్న ఏకొల్లు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ రాఘవయ్య, మాజీ ఎంపీటీసి ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ యాగాని కృష్ణమూర్తి, యాగాని ఆదిముని, విశ్రాంత ఉపాధ్యాయుడు మోహన్, ఏఎస్‌పిఎస్ నాయకుడు వెంకట కృష్ణయ్య, మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్‌లో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసిన విశ్రాంత ఉద్యోగి యాగాని మల్లికార్జున్, డిఈ రమణయ్య, మేనకూరు సెజ్ కమిషనర్ కన్నలి తిరుపాల్ పలువురు సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లుగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేయాలనుకున్న కాలం గడిచిపోయిందని, ఇక ఆలస్యం చేయకుండా మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్ట త్వరితగతిన పూర్తి చేయాలని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమం పూర్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంలను కలసి వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు చర్చించారు.

పరిశోధకుల కోసం మెస్ ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలో పరిశోధన చేసే పిహెచ్‌డి, పిడియఫ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బి మెస్‌ను ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ప్రారంభించారు. ఇప్పటి వరకు పిజి విద్యార్థులతో కలసి ఒకే మెస్‌లో భోజనం చేసేవారని, ఇప్పుడు వారి సౌకర్యార్థం కొత్త మెస్ ఏర్పాటు చేశామని, అందులో ఫార్మసీ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నామని వారు వివరించారు. కార్యక్రమంలో పరిశోధకుల వార్డెన్ ఆచార్య బాలాజీ, గోపి నాయక్, ఆచార్య నరసింహ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయకుని పూజిద్దాం

శ్రీకాళహస్తిలో ర్యాలీ చేపడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మట్టి వినాయకుడినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అంటూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పిలుపునిచ్చారు. జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు గురువారం ప్లకార్డులు చేతపట్టి పట్టణంలో మట్టి వినాయకుని పూజింద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన విభాగం చైర్మన్ షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించడం వలన నిమజ్జన సమయంలో భూమిలో త్వరగా కలసిపోతుందనీ, తద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని అన్నారు. అసిస్టెంట్ గైడ్ కమిషనర్ పార్వతి, స్కౌట్ మాస్టర్లు ధనుష్, ఉప్పు సుబ్రహ్మణ్యం, గైడ్ కెప్టెన్లు పద్మావతి, సరిత, సులోచన, పిడి సరోజ, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ సెంటర్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితి నాడు మట్టి వినాయక విగ్రహాలనే పూజించండి అని జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మనం భక్తి, శ్రద్ధలతో పూజించే వినాయక స్వామి విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను వాడితే నీటిలో వేయడం వలన నీరు కలుషితం అవుతుందని పేర్కొన్నారు. ఆ నీటిలో ఉండే జీవరాశులన్నీ కూడా చనిపోవడం జరుగుతాయని చెప్పారు. అంతేకాకుండా చెరువుల యొక్క లోతు సామర్థ్యం తగ్గిపోయి ఇబ్బంది జరిగే పరిస్థితులు వస్తాయన్నారు. పూజించే దేవుడే వీటికి కారణం కాకూడదని అందుకే మట్టి విగ్రహాలు వాడండని జనవిజ్ఞాన వేదిక ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు, రామమోహన్, ప్రభాకర్, ఇబ్రహీం, సుమన్ రెడ్డి, రజనీకాంత్, పవన్ కుమార్, జగదీష్, నక్కా గోపి, శ్రీనివాస చారి, దేవానంద్ పాల్గొన్నారు.

రండి.. వరద బాధితులకు సాయం చేద్దాం

గూడూరులో

నాగలాపురంలో

ప్రజాశక్తి-గూడూరు టౌన్: డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ లక్ష్మి శా ఆదేశాల మేరకు విజయవాడ చుట్టూ ప్రక్క ప్రాంతాలలో గత 4రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చాలా మంది పిల్లలు మహిళలు వికలాంగులు అనేక రకాల ఆరోగ్య సమస్యల తోఇబ్బందులు పడుతున్న కారణంగా గూడూరు డివిజన్‌లోని మెడికల్ షాప్స్ యజమానులు పది బాక్స్‌ల్లో సుమారు వెయ్యికి పైగా మెడికల్ కిట్‌లను శ్రీ కాళహస్తి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా విజయవాడకు పంపారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..

విజయవాడలో వరదలు సంభవించడంతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు పట్టణ పరిధిలో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. పట్టణంలోని పిఆర్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేకు వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి రూ.లక్ష ఐదు వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మీరా రెడ్డి, సిద్ధారెడ్డి, రామ్మోహన్ రావు, హరిబాబు, భాస్కర్ రెడ్డి, చెంచురామయ్య, మస్తాన్ నాయుడు, రహీం తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

స్థానిక అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం వరద బాధితుల సహాయార్థం గురువారం రూ.50116ల విరాళాలను సేకరించి వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ హరిబాబు, కళాశాల డైరెక్టర్ ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, అధ్యాపకులు ఢిల్లీ, లావణ్య, ఇందుమతి, అరుణాచలం, కార్తీక్, శీనన్న, నిర్మల, కళ్యాణి, మణి, మహేష పాల్గొన్నారు.

పార్వతి పుత్రుడు పర్యావరణ మిత్రుడు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : పార్వతి పుత్రుడు పర్యావరణ మిత్రుడని, అందరూ మట్టితో గణపతి ప్రతిమలనే పూజించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. చిట్టి చేతులతో మట్టి గణపతి తయారీ పోటీ కార్యక్రమాన్ని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవం కమిటీ ఆధ్వర్యంలో గురువారం కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ పోటీలకు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల చెందిన 900 మంది విద్యార్థులు పాల్గొని మట్టితో వినాయక స్వామి యొక్క విగ్రహాలను అత్యంత అద్భుతమైనటువంటి రూపాలలో తయారుచేసి అబ్బురపరిచారు. సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ సభ్యులు ఆర్. సి.మునికష్ణ, భాను ప్రకాష్ రెడ్డి, ఆకుల సతీష్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఈవో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: డయల్ యువర్ ఈవో కార్యక్రమం సెప్టెంబరు 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 నుండి 2.50 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో జె.శ్యామలరావుకు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

పోషకాహారం.. ఆరోగ్య ప్రదాయకం

ప్రజాశక్తి-కోట: నేటి ఆధునిక జీవన విధానంలో నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి సిడిపిఒ ముని కుమారి అన్నారు. గురువారం మండలంలోని చిట్టేడు అంగన్వాడి స్కూల్లో పోషకాహార మాసోత్సవాలను అంగన్వాడీ టీచర్ జయశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పోషకాహారానికి చెందిన పలు రకాల కూరగాయలు, పప్పు దినుసులు, గుడ్లు, తదితర లాంటివి అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులకు వాటి విశిష్టతను గూర్చి వివరించారు. అయితే చిన్నారుల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచనలు, సలహాలను ఇచ్చారు. అదేవిధంగా చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

కుంబాభిషేకం మహోత్సవానికి సారె సమర్పణ

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం కొత్త శానంబట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయక స్వామి ఆలయంలో కుంభాబిషేక మహోత్సవం సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం సారే సమర్పించారు. అక్కడి గ్రామస్తులు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకి వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

మహిళా హాస్టల్ తనిఖీ

హాస్టల్ తనిఖీ చేస్తున్న జడ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వ డిగ్రీ మహిళా వసతి గృహాన్ని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లోని స్టోర్ రూమ్, పరిసర ప్రాంతాలు, వంటశాలను పరిశీలించారు. రెండు బాత్రూంలకే తలుపులు ఉండడం, మిగతా బాత్రూంలో తలుపులు లేకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాల్లో పందులు తిరగడం గమనించడం వార్డెన్ కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVILJUDGE: TIRUPATI
Succession. O.P No.7 of 2024

Kunjamur Tirunarayana Iyengar ...Petitioner

V/s

Y.R. Satyanarayana&another Respondent

NOTICE TO RESPONDENT 2

R2)Ramadevi w/o VenkataKrishna, Hindu residing at No.430,10th cross,9th main Road, Near Agrawal eye hospital, Padmanabhanagar, Banashankari, Bangalore

The petitioner has filed the case against you and another for claiming succession certificate for death benefits of deceased C. Meenakshi. The above case is posted for your appearance on 18.09.2024. Anybody of this name can come and appear before the above court on that day by 10:30 AM either iin person or through an Advocate to oppose the claim of the petitioner, otherwise the matter will be decided in ex-parte,

Hearing Date: 18.09.2024

CHAMARATHI AKHILA
Advocate, Tirupati

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVILJUDGE: TIRUPATI
Succession. O.P No.7 of 2024

Kunjamur Tirunarayana Iyengar ...Petitioner

V/s

Y.R. Satyanarayana&another Respondent

NOTICE TO RESPONDENT 1

R1) Y.R. Sathyanarayana Kumar (expect the name other particulars are not known)

The petitioner has filed the case against you and another for claiming succession certificate for death benefits of deceased C. Meenakshi. The above case is posted for your appearance on 18.09.2024. Anybody of this name can come and appear before the above court on that day by 10:30 AM either in person or through an Advocate to oppose the claim of the petitioner, otherwise the matter will be decided in ex-prate.

Hearing Date: 18.09.2024

CHAMARATHI AKHILA
Advocate, Tirupati

ఓటరు సర్వే వేగవంతం చేయండి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఓటరు సర్వే వేగవంతం చేయాలని తహశీల్దార్ సుబ్రమణ్యం బిఎల్‌వోలను ఆదేశించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఓటరు పరిశీలనలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ చంద్రబాబు నాయుడు, సీనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి, సిబ్బంది కిరణ్, గురునాథ్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని త్యాగరాజ వీధిలో శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి ఆలయంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి దాతలుగా సౌందర్యమ్మ వ్యవహరించి రూ.ఐదు వేలు అందజేశారు. క్లబ్ అధ్యక్షురాలు తనూజ రెడ్డి, కార్యదర్శి అనిత, సభ్యులు స్నేహలత రెడ్డి, శశిరేఖ, లక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో అడపాల రామయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ పట్టణ నాయకులు అడపాల ప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి దివంగత అడపాల రామయ్య వందవ జయంతి సందర్భంగా అన్నదానం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలన్నారు. కార్యక్రమంలో సుగుణమ్మ, కనక కుమారి, లక్ష్మీ ప్రసన్న, కల్పన, శివకుమార్, క్రాంతి కుమార్, అనీష్ కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే: ఎస్ఐ

ప్రజాశక్తి-కోట: వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని కోట ఎస్ఐ పవన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. తప్పనిసరిగా వినాయక ఉత్సవాలకు సంబంధించి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన నిబంధనల మేరకే ఉత్సవాలను నిర్వహించాలని కాదని ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: వినాయక ప్రతిమల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ ముత్తయ్య, ఎస్ఐ విశ్వనాథ నాయుడు సూచించారు. గురువారం వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిబంధనలను కఠినతరం చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. తప్పనిసరిగా ప్రజలందరూ పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు.

స్కాలర్‌షిప్ దరఖాస్తుకు గడువు పెంపు

ప్రజాశక్తి-రామచంద్రపురం(తిరుపతి రూరల్): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 17వ తేదీ వరకు గడువు పెంచినట్లు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి వి.శేఖర్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామి రెడ్డి గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, ఎయిడెడ్, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాయటానికి అర్హులని చెప్పారు. ఆధార్ కార్డులో ఉన్నట్లు విద్యార్థి పేరు తండ్రి పేరు పుట్టిన తేదీతో దరఖాస్తు చేయవచ్చునని వివరించారు. దీనికి మించి దరఖాస్తు సమయంలో ఎలాంటి ధ్రువపత్రాలు అవసరం లేదన్నారు. పరీక్ష రాసే నాటికి అవసరమయ్యే ధ్రువ పత్రాలన్నీ సమకూర్చుకోవాలని సూచించారు. ఓసి, బిసి విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 పరీక్ష రుసుముగా ఈనెల 10వ తేదీ నుంచి ఎస్బిఐ కలెక్ట్ లింకు ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు ప్రభుత్వ పరీక్ష సంచాలకులు అధికార వెబ్సైట్ www.bse.ap.go.in లో, డీఈవో కార్యాలయంలో సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
E.P. No. 445 OF 2024
IN
O.S. No. 4964 of 2022

Between:
M/S. Komfy Surgicals,
Rep by its Proprietor Mr. Ramakant Sangai ...DHR/Plaintiff

And

Vamsi Hospital
Advanced Surgical & Medical Care
Represented by Dr. P. Ravi Teja ... JDR/Defendant

NOTICE

To
Vamsi Hospital,
Advanced Surgical & Medical care,
Rep by Dr. P Ravi Teja,
7-3-87, R.S. Mada Street, Tirupati-517501.
Mob: 9014281489

Take notice that my client, M/S. Komfy Surgicals Rep by its Prop. Mr. Ramakant filed a Suit for Recovery of Money against the JDR/Defendant in the above EP. That the same is pending on the file of the above Hon'ble Court. The above suit has been posted for your appearance/ Reply if any on **25.09.2024** at 10.30 am before Hon'ble XX Junior civil Judge, City Civil Court at Hyderabad for filing objections if any, failing which the matter will be decided on merits.

(BY THE ORDER OF THE COURT)

ABHISHEK AGARWAL
Advocates
3-6-305/8, 1st Floor,
Avanthinagar,
Basheerbagh, Hyderabad-29
Cell: 9000111106